జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 29 మే 2026 పేజీలు : 14






2 లో..

### వడ్డెరగూడెం పంచాయతీ భవనం నిర్మాణానికి హామీ పత్రం

రైతులు పండించిన ధాన్యాన్ని చివరి

# గింజ వరకు కొనుగోలు చేస్తాం

**తడిసిన ధాన్యాన్ని కూడా సేకరిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని వెల్లడి**



2 లో..



విద్యార్థులకు

## మెరుగైన ప్రభుత్వ విద్య అందించాలన్నదే లక్ష్యం..!

**అధునాతన సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**కిష్టాపురంలో ప్రతిపాదిత స్థలాల పరిశీలన**

2 లో..

## పోచంపల్లిలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**భూదాన్ పోచంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. అనంతరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జయభారత్ ఆంజనేయులు, రామిడి జంగారెడ్డి, కుక్కిలి మహేష్, నార్ల రాజు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పెండింగ్

# పనులు వెంటనే పూర్తి చేయాలి

**డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలి.. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**



2

## తక్కెళ్లపాడులో వడదెబ్బతో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ,మే 28, (ప్రజాజ్యోతి) :**

తీవ్ర ఎండలు, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ బారినపడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మిర్యాలగూడ రూరల్ మండల పరిధిలో గురువారంచోట ఎచేసుకుంది. తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కాస నరసయ్య (49) వడదెబ్బతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నరసయ్యకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న ఆయన ఆకస్మిక మృతితో కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నరసయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ పెద్దలు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మృతుడి కుటుంబాన్ని సీనియర్ కాంగ్రేస్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్ పరామర్శించారు.



# రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### తడిసిన ధాన్యాన్ని కూడా సేకరిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని వెల్లడి




**భువనగిరి, మే 28(ప్రజాజ్యోతి న్యూస్) :**

రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని అన్నారు. ఎలాంటి ఆర్థిక పరిస్థితులు ఎదురైనా రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని తెలిపారు.రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నాలుగు నుంచి ఐదు రోజుల పాటు ఇసుక వాహనాలను ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగిలో అద్భుతమైన దిగుబడులు వచ్చాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు



కొనసాగుతోందని తెలిపారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 2,75,686.220 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందన్నారు.ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేలు, రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన ప్రభుత్వ విద్య అందించాలన్నదే లక్ష్యం..!

### అధునాతన సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు

### - జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### కిష్టాపురం లో ప్రతిపాదిత స్థలాల పరిశీలన

**మిర్యాలగూడ, మే 28,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ను ఏర్పాటు చేస్తుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



తెలిపారు.గురువారం ఆయన మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామీణ ప్రాంతంలో ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో ఒకే చోట సుమారు 2,600 మంది విద్యార్థులువిద్యనభ్యసించే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు అవసరమైన విశాలమైన మైదానం, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డైనింగ్ హాల్ తదితర సౌకర్యాల కోసం అనుకూలంగా ఉండేలా స్థలం ఉండాలని అధికారులను కోరారు. అన్ని వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి, తహసిల్దార్ పి.శ్రీనివాస్, ఆర్ ఐ టి.రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# వడ్డెరగూడెం పంచాయతీ భవనం నిర్మాణానికి హామీ పత్రం

**నిడమానూరు,మే28 (ప్రజాజ్యోతి)**

ః మండలంలోని వడ్డేరిగూడెం పంచాయతీ భవనం ఏర్పాటుకు కావాల్సిన స్థలం, నిధులు తుమ్మడం గ్రామానికి చెందిన కర్నాటి ప్రభాకర్ ,రమేష్ ,లక్ష్మీనారాయణ లు కలిసి తల్లిదండ్రులు కర్నాటి చిన్నలింగయ్య,చిన్న నర్సమ్మ ల జ్ఞాపకార్థం నిడమానూరు మండలంలోని వడ్డేరిగూడెం గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటుకు 400గజాల స్థలం, నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ పత్రాలను గ్రామ పంచాయతీ సర్పంచ్ గోగుల సుజాత నాగయ్య కు అందజేశారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ఏర్పాటు అయ్యే నిధులు అందజేయనున్నట్లు హామీ పత్రం స్థానిక సర్పంచ్ అందజేయడంతో గ్రామ పంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలి..

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నల్గొండ మే 28, (ప్రజా జ్యోతి ప్రతినిధి): డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల కు కరెంట్ , శానిటేషన్, కిటికీలకు అద్దాలు, బాత్రూములు, డోర్లు, సీసీ రోడ్లు తదితర అన్ని పనులను పూర్తిస్థాయిలో చేయాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు స్పష్టం చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ జ్యోతి, చంద్రశేఖర్, బాలునాయక్, రామకృష్ణ కలెక్టర్ వెంట ఉన్నారు.



# 17వ వార్డు తమ్మరలో వాగు పూడికతీత పనులు ప్రారంభం

## వరద నీటితో ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేస్తాం

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు



కోదాడ టౌన్,మే 28 (ప్రజా జ్యోతి):

వర్షాకాలంలో పట్టణ ప్రజలకు వరద ముంపు సమస్యలు తలెత్తకుండా మున్సిపాలిటీ పరిధిలో ముందస్తు చర్యలు చేపట్టామని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని 17వ వార్డు తమ్మర సమీపాన ఉన్న వాగులో పూడికతీత, పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులను ఆమె స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ?ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో వాగులో పూడిక, వ్యర్థాల కారణంగా వరద నీరు సాఫీగా ముందుకు సాగక పట్టణ ప్రజలు,శిరిడి సాయి నగర్ ప్రాంత వాసులు ముంపునకు గురై అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకే వర్షాలు పడకముందే ముందస్తు చర్యలతో వాగును శుభ్రం చేయిస్తున్నామని వివరించారు. వరద నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా వెళ్లేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమాదేవి కౌన్సిలర్లు యలమందల నరసయ్య, కర్రీ సుబ్బారావు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, నాగేంద్రబాబు, శ్రీనివాస్, భాస్కర్,లైటింగ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

## తెలుగు జాతికే గర్వకారణం ఎన్టీఆర్

కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని గురువారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో రాజ్యాధికారానికి పెద్ద పీట వేసి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషియాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్



నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్, కోడె వాసు, భయ్యా నారాయణ, జనపనేని కృష్ణ,కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

## ఎన్టీఆర్ తెలుగుజాతికి గర్వకారణం

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని గురువారం కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు పాల్గొని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావుతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలుగుజాతికే గర్వకారణం ఎన్టీఆర్ అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు, తెలుగు ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు. తనతోపాటు పాటు ఎంతోమందికి రాజకీయాల్లో అవకాశం కల్పించిన మహనీయుడు అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, సేవా సమితి పెద్దలు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ళ సీతారామయ్య, గంటా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మాధవరావు, గుళ్ళపల్లి సురేష్, కనగాల నాగేశ్వరరావు, బత్తినేని హనుమంతరావు, కొత్త రాంబాబు, కాకర్ల వెంకటేశ్వర్ రావు, జనపనేని కృష్ణ పాల్గున్నారు.

# త్యాగానికి, దైవభక్తికి ప్రతీక బక్రీద్


## దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు

## యువత మానవతా విలువలను అలవర్చుకోవాలి.... మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్



కోదాడ టౌన్,మే 28 (ప్రజా జ్యోతి):

బక్రీద్ పండుగ త్యాగానికి, దైవభక్తికి ప్రతీక అని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదీర్ సాహెబ్ పేర్కొన్నారు. గురువారం కోదాడ సాలార్జంగ్ పేట లోని ఈద్గా లో బక్రీద్ పర్వ దినం సందర్భంగా సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి



మాట్లాడారు.ప్రవక్త ఇబ్రహీం అల్లాహ్ ఆజ్ఞకు లోబడి తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడిన సంఘటనను స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్‌ను జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగ ద్వారా సహనం, సేవాభావం, సోదరభావం పెంపొందుతాయని అన్నారు. బక్రీద్ సందర్భంగా ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేస్తారని చెప్పారు. జంతు బలి ద్వారా త్యాగనిరతి, వినయం, దైవభక్తి ప్రతిబింబిస్తాయని తెలిపారు. బలి మాంసాన్ని పేదలు, అనాథలు, బంధుమిత్రులతో పంచుకోవడం ద్వారా సమానత్వ భావన పెరుగుతుందని పేర్కొన్నారు. యువత మానవతా విలువలను అలవర్చుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ప్రార్థనల అనంతరం ఒకరి కోకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపు కన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 9 వ వార్డ్ కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, నాయకులు షేక్ నయీమ్, శమ్మీ,రహీం, ముస్తఫా,సాదిక్ తో పాటు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# అండర్ డ్రైనేజీ మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలి

## గుంతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణ ప్రజలు

## టిఆర్పీ పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు డిమాండ్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 28(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణంలో గత కొన్ని నెలలుగా చేపడుతున్న డ్రైనేజీ మరమ్మతులను వెంటనే పూర్తిచేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టిఆర్పీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో గత నవంబర్ నెలలో అండర్ డ్రైనేజీ మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ పాదయాత్ర నిర్వహించినా గాని ఇప్పటివరకు 48 వార్డులలో ఏ వీధి చూసినా గుంతలతో దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. అండర్ డ్రైనేజీ మరమ్మతులకు సంబంధించి పార్టీ ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గాని పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ నుంచి వర్షాలు ప్రారంభం కానుండడం, పాఠశాలలు కూడా జూన్ 12 నుంచి ప్రారంభం అయ్యే అవకాశం ఉండటంతో స్కూల్ వాహనాలు, విద్యార్థిని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకొని వర్షాలు ప్రారంభం కాకముందే అండర్ డ్రైనేజీ మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.లేనియెడల టిఆర్పీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, సూర్యాపేట మండల అధ్యక్షుడు సోమ గాని లింగస్వామి, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్, వల్లాల సైదులు, ఆరాల రమేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సూపర్ సైదులు, బోడపట్ల మధు గౌడ్, చింతల మురళి, వట్యాల శేఖర్,కాంటేకార్ రఘుమోహన్, కోటేష్, విజయ్, వంశీ, అనిల్, మురళి, ఉడుత పవన్, కుమార్ రాజు, కోలగాని వెంకన్న, చాంప్ల, పవన్, దీపమాల, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**తుంగతుర్తి, మే 28,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని కేశవాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము అనిత జనార్ధన్ తో పాటు పలువురు గురువారం మాజీ ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మళ్లీ తెలంగాణలో కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్ రావు, మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండ గాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, వెంకటనర్సు, వెంకన్న, లింగయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక

**హాలియా,మే28(ప్రజా జ్యోతి)**

నందమూరి తారక రామారావు 103 వ జయంతి సందర్భంగా హాలియా పట్టణంలో గురువారం కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు అని కమ్మ సేవా సమితి అనుముల మండల అధ్యక్షుడు రావిళ్ళ చెన్నయ్య అన్నారు.జయంతిని పురస్కరించుకొని పులిహోర మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విరిగినేని బబ్బి, కార్యవర్గ సభ్యులు చిరంజీవులు, వీర్రాజు,చౌదరి శ్రీను,శ్రీను బాబు,బాలకృష్ణ,కిరణ్ కుమార్,గన్ని శ్రీను,జంపాల అనంతయ్య, దుర్గారావు,రామకృష్ణ,మధు,వెంగళరావు,నరేందర్ రావు,ఆనంద్,వెంకటరామయ్య,ప్రసాద్, రమణయ్య,వెంకయ్య,వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో తెదేపాకు పూర్వవైభవం ఖాయం

## ముగిసిన మహానాడు తెదేపాకు నూతన ఉత్తేజం





**కోదాడ టౌన్, మే 28 (ప్రజా జ్యోతి):**

నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజులుగా కోదాడ పట్టణంలో వర్చువల్ పద్ధతిలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు గురువారం ముగిసింది. మహానాడు ఇన్చార్జులు ముత్తినేని సైదేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్ ల పర్యవేక్షణలో ఈ మహాసభలు విజయవంతమయ్యాయి. ఈ సమావేశంలో మువ్వా అరుణ్ కుమార్, చాగంటి వెంకటేశ్వరరావు,కోడె వాసు, భయ్యా నారాయణ, జనపనేని కృష్ణ,కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్...

హాలియా,మే28(ప్రజా జ్యోతి)

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లింలు అనుముల మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు.హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకన్నారు.స్వార్థం,అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవులలో త్యాగనిరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ సారాంశం అని మత పెద్దలు తెలిపారు.అన్ని గుణాలలో ధానాగుణమే ఉత్తమమైనదని హజ్రత్ ఇబ్రహీం నిరూపించారని, సకల మానవాళికి హజ్రత్ ఇబ్రహీం దానగుణం అనుసరణీయమని పేర్కొన్నారు.నమాజ్ వేడుకల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సతీష్ రెడ్డి ఎస్ఐ సాయి ప్రశాంత్ లు బందోబస్తు ఏర్పాటు



చేశారు.కార్యక్రమంలో నాగార్జునసాగర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,ఈద్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ బాబుద్దీన్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ రషీద్,షేక్ నసీరుద్దీన్,షేక్ అన్వరుద్దీన్,షేక్ అజీమ్,ముక్తార్, సాజిద్,మహమూద్,మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల







**భువనగిరి,మే 28 (ప్రజాజ్యోతి)**

భువనగిరి,పట్టణం లోని చెరువు,కట్ట వద్ద ఉన్న నూతన ఈద్ -గాహ్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు జరిగాయి.మత గురువు ఫేరోజ్ మౌలానా తన ధార్మిక సందేశాన్ని అందించారు.బక్రీద్ పండుగ యొక్క విశిష్టతను ప్రాముఖ్యతను తెలిపారు.ఈ బక్రీద్ వేడుకల్లో మున్సిపాలిటీ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు,మాట్లాడుతు దైవ ప్రవక్త ఇబ్రహీం అలై సలాం యొక్క కొడుకు ఇస్మాయిల్ అలై సలాంను అల్లాహ్ కోరిక మేరకు బలి ఇవ్వాలని ఆజ్ఞాపన రావడం తో అతను తన కన్న కొడుకును బలి ఇవ్వడానికి సిద్ధం అయ్యి వెంటనే కత్తి మెడపై పెట్టగానే అతని స్థానం లో మేకపోతు దైవ దూత ప్రవేశ పెట్టడం తో ఆనాటి నుండి గొర్రెలను ముస్లిం లు బలి ఇస్తారని ఇచ్చిన మాంసాన్ని నిరు పేదలకు పంచి పెట్టి సోదర భావాన్ని పెంపొందిస్తారని అన్నారు. అలాంటి మహోన్నతమైన త్యాగానికి ప్రతీకగా బక్రీద్ ను జరుపుకుం టారని అన్నారు.అలాగే ఉజాలేషా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతు ఈద్ -గాహ్ వద్ద మున్సిపాలిటీ తరఫున ప్రత్యేక సదుపాయాలు కల్పించిన మున్సిపాలిటీ కమిషనర్ చైర్మన్ వైస్ చైర్మన్ కు మరియు బందోబస్త్ కల్పించిన పోలీస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బక్రీద్ వేడుకల్లో అడ్వకేట్ రహీం,ఖాజా బషీర్ఒద్దీన్ ఎండీ షరీఫ్ భాయ్ ఇక్బాల్ చౌదరీ,ఖాజా అజీమోద్దీన్ ఎండీ ముజీబ్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఎండీ నయీామ్ ఎండీ ఇస్మాయిల్,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,ఎండీ అంజద్,ఎండీ కాజమ్,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి చామల కిరణ్ కుమార్ రెడ్డి సరైన నాయకుడు

**- భువనగిరి అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుత్తి బాల శంకర్**

**భూదాన్ పోచంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి)**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి చామల కిరణ్ కుమార్ రెడ్డి సరైన నాయకుడని భువనగిరి అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుత్తి బాల శంకర్ అన్నారు. యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచి రాజకీయ ప్రయాణం ప్రారంభించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నాయకుడిగా ఆయన పేరు సంపాదించుకున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ధైర్యంగా ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యువతకు చేరువై పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని గుత్తి బాల శంకర్ అభిప్రాయపడ్డారు.

## భక్తి, త్యాగ సందేశంతో బక్రీద్ పర్వదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి)**

ఈద్-ఉల్. ఆదా సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో గురువారం ముస్లింలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజులు నిర్వహించి, మేకలను కుర్బానీ ఇచ్చి పేద ముస్లింలకు పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సీఐ రాములు, స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి ఈద్గాను సందర్శించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదీనా మసీదు ఇమామ్ ఖాసీఫ్, మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం అలీతో పాటు పలువురు ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## హాలియాలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**హాలియా,మే28(ప్రజా జ్యోతి)**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు103 వ జయంతి వేడుకలు గురువారం హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మువ్వా అరుణ్ కుమార్ పార్టీ జెండాను ఎగరవేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అని కొనియాడారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి,తిరుపతయ్య, వేముల రామస్వామి,కొట్టె శ్రీనివాస్ యాదవ్,కూరాకుల శ్రీనివాస్ యాదవ్,ముత్తారెడ్డి, పాపయ్య,కంచర్ల వెంకన్న,జిల్లేపల్లి ఉపేందర్,రమణ ారెడ్డి,కొంపల్లి సైదయ్య,ఎల్లయ్య,సైదులు, శ్రీను,,ముజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలకు నో ఎంట్రీ

**-నిబంధనలు ఉల్లంఘించిన వాహన దారులపై చట్టపరమైన చర్యలు**

**- ఎస్ఐ చలి కంటి నరేష్**

**హుజూర్ నగర్, మే 28 (ప్రజా జ్యోతి):**

హుజూర్ నగర్ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత దృష్ట్యా పట్టణంలోకి భారీ వాహనాల ప్రవేశాన్ని కట్టడి చేశామని పట్టణ ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీలు, టిప్పర్లు, కంటైనర్లు, ట్రాక్టర్లు, ఇతర భారీ గూడ్స్ వాహనాలు బైపాస్ రోడ్డును ఉపయోగించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానా విధించి అవసరమైతే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. ఉదయం 5:00 గంటల నుండి రాత్రి 11:00 గంటల వరకు లారీలు, టిప్పర్లు, కంటైనర్లు, 10 చక్రాల పైబడిన అన్ని భారీ వాహనాలకు పట్టణంలోకి ఎంట్రీ లేదన్నారు. ప్రజలు, వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ రహిత హుజూర్ నగర్ నిర్మాణానికి తోడ్పడాలని ఎస్సై కోరారు.



# భువనగిరిలో ఘనంగా 'బక్రీద్' వేడుకలు

**వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కుంభం**

**మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి**

**వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల**

**ప్రభుత్వం తరపున జిల్లా కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు**

**ఇంటింటా బక్రీద్ సాంప్రదాయ విందు**

**నమాజు అనంతరం ఆనందంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు**

**జిల్లా కేంద్రంలోని ఈద్గా ఆవరణలో సామూహిక నమాజు చేస్తున్న ముస్లింలు**

**5) బక్రీద్ ప్రాముఖ్యతను వివరిస్తున్న ముస్లిం మత పెద్ద తౌసీఫ్ మౌలానా**

భువనగిరి,మే 28,(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునేపట్టణంలోని ఈద్గా ఆవరణలోకి చేరుకున్న ముస్లింలు సామూహికంగా ప్రత్యేక నమాజు చేశారు. పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో గల ఈద్గా ఆవరణలో మౌలానా ఫెరోజ్ ఆధ్వర్యంలో ఉదయం 7:30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అదేవిధంగా పట్టణ శివారులోని పాత ఈద్గా ఆవరణలో మౌలానా తౌసీఫ్ ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు ప్రత్యేక నమాజ్ చేశారు.నమాజు అనంతరం మౌలాన ఫెరోజ్, మౌలానా తౌసీఫ్ లు రంజాన్ పండుగ ప్రాముఖ్యతతో పాటు పవిత్ర ఖురాన్ బోధనలు, శాంతి సందేశం చదివి వినిపించారు. వేలాది మంది ముస్లిం సోదరులు తమ కుటుంబ సమేతంగా ఆయా ఈద్గాలకు చేరుకుని ఉపన్యాసాలను ఆలకించారు.శాంతి, ప్రేమ, సహనం, మానవత్వం వంటి మూల్యాలను పాటించడం ద్వారా సమాజాన్ని అభివృద్ధి చేయవచ్చని స్పష్టం చేశారు.బక్రీద్ మహోత్సవం వల్ల వ్యక్తిగత ఆత్మశుద్ధి, సమాజంలోని అన్ని వర్గా ల మధ్య ఐక్యత పెంపొందుతుందని వివరించారు. ప్రత్యేక నమాజు అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ ఒకరికొకరు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి....**

ఈ వేడుకలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేజ్ చిస్తీ, మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి లు ప్రత్యేకంగా హాజరై నమాజు అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన ముస్లిం పెద్దలతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ అనేది భక్తి, పరస్పర ప్రేమ, సహాయ సహకారాల ఉత్సవమని అన్నారు.ఇది మత సామరస్యానికి,మానవ సంబంధాలకు ప్రతీకయని, అన్ని మతాల ప్రజలు కలిసి ఉండే భువనగిరిలో ఈ వేడుక మరింత ప్రత్యేకంగా మారిందని అన్నారు.అంతేగాక పట్టణంలోని ముస్లిం సోదరుల సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముస్లిం సంక్షేమానికి సంబంధించిన పథకాలను ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.


బక్రీద్ వేడుకలకు హాజరుకాని ప్రజాప్రతినిధులు..

జిల్లా కేంద్రంలో ప్రతి ఏటా జరిగే రంజాన్, బక్రీద్ పర్వదిన వేడుకల సందర్భంగా వేలాది ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేసే ఈద్గా వద్దకు ప్రతిపక్ష పార్టీల నాయకులు, ఆయా పార్టీల జిల్లా అధ్యక్షులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో హాజరై ప్రత్యేకంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలుపడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకుడు, పదేళ్ల పాటు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఈ వేడుకలకు హాజరుకాక పోవడంతో ఈద్గా ఆవరణలో ఎలాంటి సందడి లేకుండా పోయింది. ఇప్పుడు ఎన్నికల సీజన్ కాదు కదా...అందుకే అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు జిల్లా కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకలకు హాజరు కాకపోవడానికి కారణమై ఉంటుందని పలువురు ముస్లింలు బహటంగా విమర్శించడం విశేషం.

ప్రభుత్వం తరఫున ప్రత్యేక ఏర్పాట్లు...

రంజాన్ పండుగను పురస్కరించుకుని పోలీసు, మునిసిపల్, విద్యుత్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. యాదాద్రి భువనగిరి డిసిపి అక్షాంశ్ యాదవ్ ప్రత్యేక పర్యవేక్షణలో ఆయా ఈద్గాల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.మునిసిపల్ అధికారులు మసీదుల పరిసర ప్రాంతాల్లో శుభ్రత పనులను పకడ్బందీగా నిర్వహించారు.విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుని, ఎక్కడా విద్యుత్ అంతరాయాలు లేకుండా చూసుకుంది.మసీదుల వద్ద తాగునీటి సదుపాయాలు,





హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు.

సాంప్రదాయ విందు...ఆనందంగా పండుగ వేడుకలు..

బక్రీద్ సందర్భంగా ప్రతి ఇంటిలోనూ ఖుర్బానీ అనంతరం భోజన విందు ఏర్పాట్లు జరిగాయి. బిర్యానీ,హలీం, సేమియా వంటి సంప్రదాయ వంటకాలను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు ఆనందంగా పంచుకున్నారు.చిన్నారులు కొత్త బట్టలు ధరించి ఉత్సాహంగా బక్రీద్ పర్వదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ వేడుకల్లో హిందూ, క్రైస్తవ తదితర మతాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొని, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరిలో బక్రీద్ వేడుకలు అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంచాయి.ఈ వేడుకల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నేతలు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**మోత్కూరు, మే 28 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో బక్రీద్ వేడుకలను గురువారం ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గా (మసీదు) వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మోత్కూర్ పట్టణంలోని అంగడి బజార్ లో గల ఈద్గా వద్దకు పెద్ద ఎత్తున ముస్లింలు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఖాజామియా, మహమ్మద్ అలీ , మహమ్మద్ రఫీ, సాదిక్ , నిజాం ,వహీద్, పర్వేజ్, మహ్మద్ సమీర్, ఇలియాస్, షాబుద్దీన్, మున్నేరు, జహంగీర్, కరీం, షాకిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**రామన్నపేట మే 28 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండలం ఇంద్రపాల నగరంలో ఘనంగా బక్రీద్ పండుగ నిర్వహించడం జరిగింది.

## నిరుపయోగంగా మారిన క్రీడా ప్రాంగణాలు

నాంపల్లి,మే,28(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో యువకులు, విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు నిరుపయోగంగా మారాయి. యువత క్రీడల్లో రాణిస్తే దేహ దారుఢ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రాంగణాల ఏర్పాటు చేశారు. నాంపల్లి మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా, 25 గ్రామపంచాయతీలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీవో సిహెచ్ మధు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి ఉపాధి హామీ పథకం కింద రూ. 80 వేల నుంచి 1లక్ష 20 వేల వరకు ఖర్చయింది. కోకో, కబడ్డీ, వాలీబాల్, లాంగ్ జంప్ ,హై జంప్ తో పాటు వ్యాయామ పరికరాలు అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. అవి ఎక్కడ కూడా కార్యరూపం దాల్చడం లేదు. కానీ క్రీడా ప్రాంగణాలు నేడు ఆటకు నోచుకోక వెలవెలబోతున్నాయి. సరైన నిర్వహణ లేక నిధులు అందుకు నిరుపయోగంగా మారాయి. ఈ క్రీడా ప్రాంగణాలు కొన్ని ప్రాంతాలలో చెరువులు, కుంటలు, రోడ్డు పక్కన పాఠశాలలో పలు స్థలాల్లో బోర్డులు నాటారు. కొన్ని చెత్త, చెదారంలో, కింద పడిపోయి, కురుకుపోయి దర్శనమిస్తున్నాయి. అధికారులు క్రీడ ప్రాంగణాలను పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయని యువకులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చాలా మంది క్రీడాకారులు క్రీడలకు దూరమవుతున్నట్లు తెలిపారు. నూతన ప్రభుత్వం ఆయా ప్రాంగణాలను క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.



# రహదారుల అనుసంధానమే గ్రామాల అభివృద్ధి

:సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య

కోదాడ రూరల్, మే 28( ప్రజాజ్యోతి) :

రహదారుల అనుసంధానమే గ్రామాల అభివృద్ధి రహదారులు ప్రజలకు అనుకూలంగా ఉన్నప్పుడే వారి వ్యాపారాలు, రాకపోకలు సజావుగా సాగుతాయని గ్రామ సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామానికి, కాపుగల్లు గ్రామానికి మధ్యలో గల అంతర్గంగా వాగుపై 1 కోటి 50 లక్షులతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణపవరం గ్రామ సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డిలు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్ద కాలం రెండు గ్రామాల కల స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో తీరనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పట్టుదలతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి సిఆర్ఆర్ 2024-25 నిధులతో ఎగ్జిక్యూటివ్ అండ్ చీఫ్ పిఆర్ఈడి హైదరాబాదు వారు నిధుల శాంక్షన్ తో బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే గణపవరం, కాపుగల్లు, సర్వేశ్వరాపురం, దొరకుంట, రెడ్లకుంట,



కూచిపూడి, నల్లబండగూడెం, గ్రామాలకు ప్రజలు రాకపోకలు ఎంతో సులువుగా ఉంటుందని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే ఈ ప్రాంత రైతులకు వారి పంటలను మార్కెట్ కి పంపడానికి ఎంత సులువుగా ఉంటుందని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమాటి అనంతరామిరెడ్డి, ఉపసర్పంచి కోటేశ్వరరావు,మాజీ సర్పంచిలు తొండపు సతీష్, వి గురవయ్య, చిట్టా రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి సుమన్ రెడ్డి, గిరిధర్, మాధవరావు, దేవాలయ చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని శ్రీను, జె నాగ ప్రసాద్, నాగేశ్వరరావు ధర్మకర్త కరుణాకర్ రెడ్డి, పోశం కృష్ణయ్య, పి శ్రీను, బొర్రా మధు,ఆదిరెడ్డి,ధనమూర్తి, కే వెంకటేశ్వర్లు, కాపుగల్లు వార్డు మెంబర్లు, గణపవరం వార్డు మెంబర్లు, రెండు గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3న టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభకు జర్నలిస్టులు తరలిరావాలి..

## డివిజన్ అధ్యక్షుడు జిల్లా యాదయ్య



నల్గొండ మే 28, (ప్రజా జ్యోతి): నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జూన్ 3వ తేదీన నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆసంఘం నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు జిల్లా యాదయ్య, ప్రధాన కార్యదర్శి కత్తుల యాదగిరి లు పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే సమావేశంలో వారు మాట్లాడుతూ.. నల్లగొండ డివిజన్‌లో చేపట్టిన సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,చిన్న పత్రికల జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు.జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు అందేలా యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ఈ జిల్లా మహాసభ వేదిక కానుందని ఈ మాసభకు మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి,టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామ నారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.సమావేశంలో సంఘం నాయకులు చింత యాదగిరి, తెల్గమల్ల దశరథ్, బోగారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంఘం సభ్యత్వం అందజేశారు.

# ప్రజానాట్యమండలి రాష్ట్ర నూతన అధ్యక్షునిగా కే శ్రీనివాస్

మూడవసారి ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షుని గా శ్రీనివాస్ ఎన్నిక

ప్రజా సమస్యలే ప్రజానాట్యమండలి ఎజెండా నూతన అధ్యక్షుడు కే శ్రీనివాస్

సంస్థాన్ నారాయణపురం,



మే 28, (ప్రజాజ్యోతి) : సిపిఐ పార్టీ అనుబంధ తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర నూతన అధ్యక్షునిగా కురిమిద్దె శ్రీనివాస్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 25, 26వ తేదీలలో హైదరాబాదులోని నారాయణగూడ లో జరిగిన రాష్ట్ర మహాసభలలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కోతలాపురం గ్రామానికి చెందిన కురిమిద్దె శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే తెలంగాణ ప్రజానాట్యమండలి ప్రధాన ఎజెండాని స్పష్టం చేశారు. నాడు స్వాతంత్రోద్యమం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం, భూమికోసం భుక్తి కోసం దున్నే వానికి భూమి పోరాటాలు, రైతులు కార్మికులు చేతివృత్తులు దగా పడుతున్న అన్ని వర్గాల ప్రజల కోసం ప్రజానాట్యమండలి పుట్టింది అన్నారు. నిత్యం ప్రజానాట్యమండలి కళాకారులు ఏదో ఒకచోట తమ ఆట పాటల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ ప్రజానాట్యమండలి కళాకారులు తమ



కలల ద్వారా ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాల వైపు పరిగెత్తేలా చేశారని వివరించారు. తెలంగాణ కళాకారులందర్నీ సమీకరించి సాంస్కృతిక రంగాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. నిత్యం ప్రజా సమస్యలనే ఎజెండాగా తీసుకొని సమాజ మార్పు కోసం ప్రజా ఉద్యమాలను మరింతగా తీర్చిదిద్దనున్నట్లు శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు - ఇంచార్జ్ ఎ డి ఎ ఋష్యేంద్రమణి

మిర్యాలగూడ మే 28:-



మిర్యాలగూడ పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు రావడంతో మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. ఋష్యేంద్రమణి గురువారం నోటీసులు ఇచ్చి తనిఖీ చేశారు. పట్టణంలోని ఎంబి అక్కయ్య ఎరువుల దుకాణం, విశ్వామిత్ర ఆగ్రో కెమికల్స్, వెంకటరమణ ఏజెన్సీస్ దుకాణదారులు, నిర్వాహకులు మినిమం రిటైల్ ప్రైస్ (ఎంఆర్పి)కంటే అధిక ధరలకు డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు అమ్ముతున్నారని వార్తలు రావడంతో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ఆదేశాలతో ఆయా దుకాణాల్లో రిజిస్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు. చట్ట ప్రకారం ఎరువులు విక్రాయించాలని, వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


# కరెంట్ నిర్లక్ష్యం.. ప్రాణాలపై ముప్పు!

ముక్తాపూర్‌లో ప్రమాదకరంగా మారిన కరెంట్ ఫీజ్ బాక్స్

భూదాన్ పోచంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరెంట్ స్తంభానికి చెందిన ఫీజ్ బాక్స్ నేలకి అతి దగ్గరగా ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం చిన్నారులు ఆడుకుంటూ, యువకులు తిరుగుతూ, వృద్ధులు రాకపోకలు సాగించే ప్రదేశంలో ఇలా ప్రమాదకరంగా ఫీజ్ బాక్స్ ఉండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఎప్పుడెప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంతో గడుపుతున్నాం" అంటూ స్థానికుడు మునుకుంట్ల బాలరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పలుమార్లు మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.

"చిన్నపిల్లలు తెలియక ముట్టుకుంటే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఏదైనా అనర్థం జరిగితే ఆ కుటుంబాలు రోడ్డున పడాల్సిందే" అంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కంటే ముందుగానే అధికారులు చొరవ తీసుకుని ఫీజ్ బాక్స్‌ను ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



# భక్తి కి,త్యాగానికి ప్రతీక బక్రీద్

## ముస్లింలతో కలిసి ప్రార్ధన లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, మే 28,(ప్రజాజ్యోతి):**

భక్తి కి, త్యాగనికి ప్రతీక బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్)అన్నారు. బక్రీధ్ పండుగనుపురస్కరించుకుని గురువారం మిర్యాలగూడ పట్టణం లోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ (ప్రార్ధన)లలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో అలాయ్ బలాయ్ చేసిన ఎమ్మెల్యే ప్రత్యేక పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ మానవాళికి త్యాగ నిరతిని, దైవభక్తిని, సోదరభావాన్ని చాటిచెబుతుంది అని అన్నారు.సమాజంలో అందరూశాంతిసౌఖ్యాలతో, మతసామరస్యంతో కలిసిమెలిసిజీవించాలన్నదే ఈ పండుగ ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు.అల్లాహ్ కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రత్యేకంగా ప్రార్థించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం ప్రముఖులు,పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనుడు ఎన్టీఆర్ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, మే 28,( ప్రజాజ్యోతి ):**

తెలుగుజాతి కీర్తిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ( ఎన్టీఆర్) అని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు గురువారం మిర్యాలగూడ లో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ జీవించే ఉంటారన్నారు. సినిమా రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ ఆయన సృష్టించిన నూతన ఒరవడి చిరస్మరణీయం అని అన్నారు. పేదలకు రూ.2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి చారిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ పాలనకు ఆయనే నిజమైన నిర్వచనంఇచ్చారన్నారు . సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరవరానివి అని కొనియాడారు.ఎన్టీఆర్ కేవలం ఒక పార్టీకి పరిమితమైన నాయకుడు కాదని, ఆయన యావత్ తెలుగు జాతి ఆస్తి అని అన్నారు. రాజకీయాలు వేరైనా, తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన ప్రజా నాయకుడిగా ఆయన ఆశయాలను, స్ఫూర్తిని గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి కాసుల సత్యం, ముక్కెర అంజిబాబు, షేక్ సయ్యద్, వెంకన్న, ఆవుల సైదులు,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఎన్టీఆర్ అభిమాన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.



# కార్పొరేట్ స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- బిసి, ఎస్సి, ఎస్టీ సంఘాల జె ఎ సి నాయకులు**

**మిర్యాలగూడ, మే 28,( ప్రజాజ్యోతి ):**

కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసే విధంగా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు ఇవ్వాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానికంగా మాట్లాడారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ కార్పొరేట్ హంగులతో ప్రైవేటు పాఠశాలలు సుమారు 8వ తరగతి విద్యార్థికి ఒక సంవత్సరానికి ఆరు లక్షల రూపాయల ఫీజు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చేస్తున్నాయని ఆరోపించారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి స్కూల్లో చదువుకునే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేసి కార్పొరేటు పాఠశాలల యాజమాన్యాల మెడలు వంచాలని కోరారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విద్యాసంస్థలకు



సమ్మర్ హాలిడేస్ ప్రకటిస్తే నల్గొండ జిల్లాలో మాత్రం కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు సమ్మర్ లో కూడా విద్యా తరగతులు నిర్వహిస్తూ విద్యాశాఖ ఆదేశాలను ఉల్లంగిస్తున్నాయని కానీ నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి మాత్రం కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నాడని ఆరోపించారు. పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారిని జలగల్లా పట్టి పీడిస్తున్న ప్రైవేటు పాఠశాలల ఫీజుల పై నియంత్రణ చట్టం తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా పుట్టగొడుగుల్ల రోజుకొక కొత్త హంగులతో పుట్టుకొస్తున్న పర్మిషన్ లేని ప్రైవేటు పాఠశాలలను తక్షణమే సీజ్ చేయాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు వెంకటేష్ నాయక్, మాల మహానాడు నాయకులు బైరం సుధాకర్, బీసీ సంఘం నాయకులు కానసాని నాగరాజు, షేక్ మజ్జు పాల్గొన్నారు.

# ఆర్టిస్ట్ అసోసియేషన్ కోశాధికారికి ఆర్థిక సహాయం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజాజ్యోతి):ఆర్టిస్ట్ అసోసియేషన్ కోశాధికారి నిమ్మ మధు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్రమంలో అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.మధు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అసోసియేషన్ సభ్యులైన మన్సూర్,ఖధీర్,రాజు ఆర్ట్స్ మరియు మరికొందరి సహకారంతో సేకరించిన రూ.16,500 ఆర్థిక సహాయాన్ని అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ ఈరోజు అందజేశారు.కొత్త బస్టాండ్ సమీపంలోని నిమ్మ మధు నివాసానికి వెళ్లిన సభ్యులు,ఆయనను పరామర్శించి ఈ నగదును చేతికి అందించారు.

# రెండు వేర్వేరు క్యాన్సర్లకు అత్యాధునిక రేడియేషన్ చికిత్స తో ప్రాణం పోసిన మలక్ పేట్ యశోదా వైద్యబృందం

**మిర్యాలగూడ, మే 28,( ప్రజాజ్యోతి ):**

ఒకేసారి రెండు వేర్వేరు క్యాన్సర్లతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి అత్యాధునిక రేడియేషన్ సాంకేతికతతో శస్త్ర చికిత్సలు చేసి ప్రాణాలు నిలపడమే గాక, క్యాన్సర్ ను పూర్తిగా అరికట్ట కలిగారు మలక్ పేట్ యశోద వైద్యుబృందం ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణురాలు డాక్టర్ నివాలిక రాజమోని, ఆంకాలాజిస్ట్ డాక్టర్ ఎల్ రోహిత్ రెడ్డి ల బృందం.గురువారం పట్టణంలోని స్వాగత్ గ్రాండ్ హోటల్లో ఏర్పాటు చేసిన క్యాన్సర్ పై అవగాహన సదస్సు లో వారు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడిన 64 ఏళ్ల మహిళకు అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ థెరపీ మరియు మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ కేర్ ద్వారా విజయవంతంగా చికిత్స అందించామన్నారు . చికిత్స పూర్తై రెండేళ్లు గడిచిన తరువాత నిర్వహించిన తాజా పి ఈ టి -సి టి స్కాన్‌లో ఎటువంటి క్యాన్సర్ ఆనవాళ్లుకనిపించకపోవడం,రోగి పూర్తిగా కోలుకోవడం తో ఇది అత్యంత విశేషమైన వైద్య విజయం గా వైద్యులు వెల్లడించారు. డాక్టర్ నివాలికా మాట్లాడుతూ సదరు మహిళ మొదటగా పీవీ బ్లీడింగ్ సమస్యతో వైద్యులను సంప్రదించగా గర్భాశయముఖద్వారంలో స్క్వామస్ సెల్ కార్సినోమా నిర్ధారణ అయ్యింది.తదుపరి నిర్వహించిన పి ఈ టి -సిటి స్కాన్‌లో ఊహించని విధంగా ఎడమ ఊపిరితిత్తి దిగువ భాగంలో మరో అనుమా నాస్పద గడ్డతో పాటు లింఫ్ నోడ్ ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా బయటపడి క్యాన్సర్ అని నిర్ధారితమైందన్నారు .

ఈ కేసును వైద్యులు అత్యంత అరుదైన 'సింక్రోనస్ డ్యూయల్ ప్రైమరీ క్యాన్సర్స్' కేసుగా గుర్తించారు. రోగికి రెండు క్యాన్సర్లకూ ఒకేసారి సమగ్ర మల్టీ-మోడాలిటీ చికిత్స అందించామన్నారు. ఊపిరితిత్తులు మరియు పెల్విక్ ప్రాంతాలకు ఒకేసారి అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ థెరపీ, ఊపిరితిత్తుల గడ్డకు రాడికల్ రేడియేషన్ థెరపీ, పెల్విస్ ప్రాంతానికి అడ్జువెంట్ రేడియేషన్ థెరపి,ఎక్స్‌టర్నల్ బీమ్ రేడియేషన్ థెరపీ, వెజైనల్ బ్రాకీథెరపీ లు అందించామన్నారు.రేడియేషన్‌తో పాటు సమాం తరంగా కీమోథెరపీ,ఊపిరితిత్తుల క్యాన్సర్ నియంత్రణ కోసం దీర్ఘకాలిక లక్ష్యిత చికిత్సగా గెఫిటినిబ్ మాత్రలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇమేజ్-గైడెడ్ రేడియేషన్ టెక్నాలజీ ద్వారా వైద్యులు అధిక మోతాదులో రేడియేషన్‌ను కచ్చితంగా క్యాన్సర్ ప్రాంతాలకు మాత్రమే అందిస్తూ, చుట్టుపక్కల ఆరోగ్యకర అవయవాలను రక్షించగలిగామన్నారు.

ఒకేసారి రెండుక్యాన్సర్లకు తీవ్రమైన చికిత్స అందించి అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. ప్రస్తుతం చికిత్స పూర్తై రెండేళ్లు గడిచినా ఆమె పూర్తిగా ఆరోగ్యంగా, ఎటువంటి క్యాన్సర్ లక్షణాలు లేకుండా ఉన్నారన్నారు.ఒకేసారి రెండు వేర్వేరు క్యాన్సర్లకు చికిత్స అందించడం




అత్యంత క్లిష్టమైన విషయం మని అయినా చాలెంజింగ్ గా తీసుకొని వ్యాధిని అదుపులోకి తీసుకు రాగలిగామని డాక్టర్లు ఆర్ నివాలికా,ఎల్. రోహిత్ రెడ్డి లు అన్నారు.యశోదఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర లు మాట్లాడుతూ ఇలాంటి క్లిష్టమైన డ్యూయల్ క్యాన్సర్ కేసులో రెండేళ్లపాటు వ్యాధి రహిత ఫలితాన్ని సాధించడం యశోద హాస్పిటల్స్ అత్యాధునిక సాంకేతికతకు , అనుభవజ్ఞులైన ఆంకాలజీ బృందాల కే సాధ్యమైందని, రోగి కేంద్రిత వైద్య సేవలను అందిస్తున్నామనడానికి ఇది నిదర్శనంమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి

**-ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు సడలించి,అర్హులైన పేదలందరికీ కేటాయించాలి**

**-సామాన్యులపై కేంద్రం జీఎస్టీ భారాలు మోపుతుంది**

**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**మర్రిగూడ, మే 28 (ప్రజాజ్యోతి ):**

రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా,పూర్తిస్థాయిలో ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని సిపిఐ శాసనమండలి సభ్యులు నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అలసత్వం వహించకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన అన్నారు.అనంతరం సిపిఐ కార్యాలయంలో చల్ల పాండురంగారావు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎక్కడా లేని కఠినమైన నిబంధనలు పెట్టడం వల్ల అర్హులైన పేదలు లబ్ధి పొందలేకపోయారని నెల్లికంటి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.జూన్‌లో ఇవ్వబోయే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులోనైనా న్యాయబద్ధంగా వ్యవహరించి, అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిజమైన పేదలకే అందేలా చూడాలన్నారు.



మోడీ పాలనలో సామాన్యుడి బతుకు భారం అవుతుందని,కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక 80 శాతంగా ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు అల్లకల్లోలంగా మారాయని ధ్వజమెత్తారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని విమర్శించారు.దేశం కోసం, ధర్మం కోసం అంటూ మోడీ ప్రభుత్వం కపట దేశభక్తిని నటిస్తోంది. జీఎస్టీ పేరుతో పేదలపై మోయలేని భారాలు వేస్తూ దేశ సంపదను మాత్రం కార్పొరేట్ సంస్థలకు, దళారులకు కట్టబెడుతున్నారని ఆయన అన్నారు.దేశంలో నిరుద్యోగం పెను సవాల్‌గా మారిందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆందోళనతో కాలం వెళ్లదీస్తున్నారని నెల్లికంటి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజయ్య చారి, నలభరాజు రామలింగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, నాయకులు ఎరుకల నిరంజన్, ఆకుల రఘుమయ్య, జక్కలి అంజయ్య, కొట్టాల సర్పంచ్ కల్లెట్ల లింగయ్య, ఐతగోని వెంకటయ్య, బాలకిషన్, అల్వాల్ నరసింహ, బోడ అంజయ్య, అబ్బనగోని కృష్ణయ్య, ఎండి నజీర్, బొల్లం యాదయ్య, చిలివేరు రామచంద్రం,మేతరి యాదయ్య, మహేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

**విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువ కావాలి..**

**సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్**

నల్గొండ రూరల్ మే 28, (ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సిబ్బందికి సూచించారు. గురువారం నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, క్రైమ్ ప్రాపర్టీలు, సీజ్ చేసిన వాహనాలు, సీసీ కెమెరా పనితీరు, కోర్టు సంబంధిత రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,





గ్రామ స్థాయి సమాచార వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు.దొంగతనాలు, ఆస్తి నేరాల నివారణకు రాత్రి, పగలు పటిష్ట గస్తీ నిర్వహించాలని, ముఖ్యంగా హైవేలు, గ్రామ శివార్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టి, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులను తరచుగా తనిఖీ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్‌బీ సీఐ ఆదిరెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, రూరల్ ఎస్‌ఐ సైదాబాబు ఉన్నారు.

# పెద్దనేమిలా మాజీ సర్పంచ్ రోడ్డు ప్రమాదంలో మృతి..

### పెద్దనేమిలా గ్రామంలో విషాద ఛాయలు





**నూతనకల్.. మే 28 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది స్థానికులు పోలీసులు తెలిపిన విరాల ప్రకారం పెద్ద నేమిలా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరాటి రామస్వామి (65) తన సొంత పని నిమిత్తం ఉదయం మండల కేంద్రానికి వచ్చి పని ముగించుకుని తిరిగి తన స్వగ్రామానికి వెళ్లడానికి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద టీఎస్ 29 టీఏ 3275 గల పల్లె వెలుగు బస్సు సూర్యాపేట నుంచి మహబూబాబాద్ వెళ్లే బస్సు ఎక్కుతుండగా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో అతను బస్సు కింద పడి పొట్ట భాగంలో తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు మృతిని భార్య మరాటి అనసూయ ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు ఆయన మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మిత్రుడి జ్ఞాపకార్థం టెన్త్ క్లాస్ బ్యాచ్ వినూత్న సేవ

### గ్రామ కూడలిలో బెంచీల ఏర్పాటు

**మర్రిగూడ,మే 28(ప్రజా జ్యోతి):**

చిన్ననాటి స్నేహితుడు తమను విడిచి అనంత లోకాలకు వెళ్లినా అతని జ్ఞాపకాలను సజీవంగా ఉంచేందుకు బాల్య మిత్రులు తీసుకున్న నిర్ణయం స్థానికులను కదిలించింది. ఖుదబాక్షిపల్లి గ్రామానికి చెందిన మాధగోని జంగులు గౌడ్ జ్ఞాపకార్థం, ఆయన చిన్ననాటి మిత్రులు గ్రామంలో వినూత్న సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. 2009--2010 విద్యా సంవత్సరానికి చెందిన టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహితులంతా కలిసి,తమ మిత్రుడు జంగులు గౌడ్ స్మారకార్థం ఖుదబాక్షిపల్లి గ్రామ సెంటర్‌లో ప్రజలు కూర్చోవడానికి వీలుగా సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, వృద్ధులు సాయంత్రం వేళల్లో కూర్చోవడానికి ఇబ్బంది పడకుండా ఈ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జంగులు గౌడ్ బాల్య మిత్రులు భావోద్వేగానికి లోనయ్యారు. మిత్రమా నువ్వు శారీరకంగా మాకు దూరమైనా, నీతో గడిపిన మధుర క్షణాలు, జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటాయి అంటూ కన్నీటి నివాళులు అర్పించారు. మిత్రుడిపై ఉన్న ప్రేమతో, గ్రామానికి ఉపయోగపడేలా వారు చేసిన ఈ మంచి పనిని ఖుదబాక్షిపల్లి గ్రామస్తులు అభినందించారు.



# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ..

### సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు వివాదాస్పద పోస్టులు నమ్మవద్దు..





నల్గొండ టౌన్ మే 28,(ప్రజా జ్యోతి): బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యంతో శాంతియుతంగా పండగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు సోదరిమణులు ముందుగానే ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈద్గా మైదానాలు మసీదులు రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం వివాదాస్పద వాదంతులను నమ్మ వద్దు అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.

# గాలి దుమారానికి ఇల్లు కోల్పోయిన బాధితురాలికి తక్షణమే ఇల్లు మంజూరు

### బాధితురాలుకు అండగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మఠంపల్లి మే 28 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల బీభత్సానికి సర్వస్వం కోల్పోయి నిలువ నీడ లేక రోడ్డున పడ్డ ఒక వృద్ధురాలి దీనస్థితికి రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చలించిపోయారు. గాలి దుమారానికి రేకుల ఇల్లు ఎగిరిపోయి,ఆశ్రయం కోల్పోయిన ఆ బాధితురాలికి తక్షణమే ఇల్లు మంజూరు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ని ఆదేశించారు. మఠంపల్లి మండలం లాలి తండా గ్రామంలో గాలి దుమారం కారణంగా తాళ్లూరి జయమ్మ నివాసం ఉంటున్న రేకుల ఇల్లు పైకప్పు రేకులు గాలికి కొట్టుకుపోవడంతో,ఆమె నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. వృద్ధాప్యంలో తలదాచుకోవడానికి చోటు లేక ఆమె పడుతున్న అవస్థల గురించిన విషయం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి వచ్చింది. పకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధితురాలి పరిస్థితిపై తక్షణమే స్పందించారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిష్కరించాలని సూచించారు. బాధితురాలికి తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమెకు ప్రకృతి వైపరీత్యాల కింద ఇల్లు తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మే 28(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జిల్లాలోని కొన్ని కేంద్రాలలో అకాల వర్షానికి ధాన్యం తడిసిందని, అయితే అలాంటి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. తిప్పర్తి మండలం పజ్జూరులో 650 బస్తాలు, కనగల్ మండలం లచ్చు గూడెంలో 1800 బస్తాలు, తిప్పర్తి మండలం కేశ రాజు పల్లి లో 100 బస్తాలు వర్షానికి తడిచిపోగా వాటిని కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు పంపించామని, అలాగే తిప్పర్తి మండలం జొన్నల గూడెంలో 3000 బస్తాలు పాక్షికంగా తడిచాయని, అనుముల మండలం ముక్కపల్లిలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈరోజుతో మూసివేసేందుకు చర్యలు తీసుకోగా, 3 లారీలు కొనుగోలు కేంద్రానికి పంపించి ధాన్యాన్ని తూకం వేసి లారీలలో లోడ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన అకాల వర్షానికి చెట్లు కూలిపోవడం, పట్టాలు ఎగిరిపోవడంతో 2200 బస్తాలు వర్షానికి తడిచాయని, వాటిని కూడా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు పంపిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.



# నల్గొండ జిల్లాలో 7 లక్షల 4372 మెట్రిక్ టన్నుల రబీ ధాన్యం కొనుగోలు

### ధాన్యం అమ్మిన రైతులకు 1313.89 కోట్ల రూపాయల చెల్లింపు

### రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్షానికి తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తున్నాము

### ధాన్యం విషయంలో రైతులెవరు ఆందోళన చెంద వలసిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి

**నల్గొండ మే 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రబీ ధాన్యం కొనుగోలు లో భాగంగా జిల్లాలో గురువారం నాటికి 1682.74 కోట్ల రూపాయల విలువ చేసే 7 లక్షల 4372 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలాఖరు నాటికి జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసి రబీ ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో రబీ ధాన్యం సేకరణ వివరాలను ఆయన వెల్లడిస్తూ.... రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు గాను నల్గొండ జిల్లా వ్యాప్తంగా 459 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 217 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయినందున వాటిని మూసి వేయడం జరిగిందని, ప్రస్తుతం 247 కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 7 లక్షల 42529 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, 6,90 171 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించామని, 5,49974 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్రక్ సీట్లు కూడా జనరేట్ అయ్యాయని తెలిపారు. 5 లక్షల



78979 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని, ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 1313.89 కోట్ల రూపాయలు చెల్లించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నెలాఖరు వరకు జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలును పూర్తి చేస్తామని, రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని, అలాగే తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపిస్తామని, ఈ విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## గ్రామీణ వికాసానికి కేంద్రాలుగా గ్రామ పంచాయతీలు: కలోల్‌లో నూతన భవనం ప్రారంభం

**గాంధీనగర్, మే 28:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో దేశంలోని గ్రామ పంచాయతీలు గ్రామీణ వికాసానికి, అభివృద్ధికి ముఖ్య కేంద్రాలుగా మారాయి. గాంధీనగర్ జిల్లాలోని కలోల్‌లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ భవనం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను నేరుగా గ్రామాల్లోని ప్రజలకు చేరవేయడానికి ఒక బలమైన మాధ్యమంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, స్థానిక ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు మరియు గ్రామ రూపురేఖలను మార్చేందుకు ఈ నూతన కార్యాలయం ఎంతగానో దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చింతపల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

మతసామరస్యానికి, పవిత్రతకు బక్రీద్ పండుగ ఒక గొప్ప ప్రతీక అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ముస్లింల పవిత్ర పండుగ అయిన ఈద్ అల్-అధా (బక్రీద్) పర్వదినాన్ని పురస్కరించుకొని, చింతపల్లి మండల కేంద్రంలోని ఈద్గా వద్ద గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ...“త్యాగం, ప్రేమ, దయ, సహనం అనే మహత్తర విలువలను సమాజానికి చాటిచెప్పే పండుగ బక్రీద్. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి ఇంట ఆనందం, శాంతి, ఐక్యతలను నింపాలి. భగవంతుడి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం, సంతోషం, ఆర్థిక అభివృద్ధి కలగాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలంతా మతసామరస్యంతో, అన్నాదమ్ముల్లా కలిసిమెలిసి జీవించాలని కోరారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు, ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకతో ఈద్గా పరిసరాల్లో పండుగ వాతావరణం మరింత సంతరించుకుంది.

## జూన్ 2నాటికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గుమస్తాల కాలనీతో పాటు, తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.?జూన్ 2వ తేదీన లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయనున్న నేపథ్యంలో, ఈ నెల 30వ తేదీలోగా అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, విద్యుత్ (కరెంట్, ఫ్యాన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెన్సింగ్, స్ట్రీట్ లైట్లు) పనులను త్వరగా పూర్తి చేయాలి.

## మరికల్ మండలంలో బక్రీద్ పండుగ వైభవం:

మరికల్ మండల కేంద్రంలో, గురువారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, నారాయణపేట రోడ్డుకు వెలసిన ఈద్గాహ దగ్గర బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రత్యేక ప్రార్థన అనంతరం ఆదర్శ మిత్రత్వం మరికల్ మండల కేంద్రంలో బక్రీద్ పండుగ రోజు యూసఫ్, మరియు,మహబూబ్ పాషా, లు ,అనే మిత్రులు అద్భుతంగా నిలిచారు. ప్రతి పండుగకు ఒకే దగ్గర ఉంటూ, కలిసిమెలిసి గడిపడం వీరి ప్రత్యేకత. వీరు ఆదర్శప్రాయంగా పండుగ జరుపుకున్నారు. “నిజంగా మిత్రులు అంటే ఇలా ఉండాలి” అనే సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు. ఈవిషయం అక్షర కలం విలేకరి సయ్యద్, వీరి ఈద్‌గా ఫోటోను తన కెమెరాలో బంధించారు. బక్రీద్ పండుగ శుభాకాంక్షలు. తెలియజేసుకుంటూ కనిపించిన ఆ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ మిత్రుల మిత్రత్వం అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పండగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ చాలా అద్భుతంగా కనిపించారు. వీరి స్నేహం మనందరికీ ఆదర్శప్రాయంగా కావాలని కోరుకుందాం, మీరు ఇలాగే కలిసిమెలిసి జీవితాన్ని అద్భుతంగా సాధించాలని వేడుకుందాం.

## నారాయణపేట జిల్లాలో బక్రీద్ ప్రశాంతంగా బక్రీద్ పండగ వేడుకలు ;

బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఈద్గాల వద్ద, మసీదుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది. డిఎస్పి మహేష్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలని డీఎస్పీ తెలిపారు. డిఎస్పీ తో పాటు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య , తది తరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా ఈద్గాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు.....

### - నవాబ్‌పేట్, గాంధీనగర్ ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....

బక్రీద్ పండుగ సందర్భంగా మెదక్ పట్టణంలోని నవాబ్‌పేట్, గాంధీనగర్ ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పరిశీలించారు. పండుగ ప్రశాంత వాతావరణంలో జరగాలని పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నవాబ్‌పేట్ ఈద్గా వద్ద అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఈద్గాల పరిసర ప్రాంతాల్లో పోలీసు పికెటింగ్, మొబైల్ పెట్రోలింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు చెప్పారు.